క్లుప్తంగా

అన్నపూర్ణదేవిగా దుర్గమ్మ



దిమిలిలో అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

రాంబిల్లి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నపూర్ణ దేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి పూట భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

పాయకరావుపేట : విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక బుధవారం నిర్వహించడం జరుగుతుందని ఈఈ (ఈపీడీసీఎల్) కె.రాజశేఖర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో గల సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహిస్తారన్నారు. ఫోరం చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాల్య వివాహ రహిత దేశం కావాలి



అచ్యుతాపురం మండలం నునపర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం (అనకాపల్లి): బాల్య వివాహాలను సంపూర్ణంగా నిరోధించాలని అచ్యుతాపురం మండలంలోని నునపర్తి ప్రజలు నినదించారు.సోమవారం రాత్రి నునపర్తి గ్రామంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చుక్కా అనురాధ మాట్లాడుతూ 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశం కావాలని ఆకాంక్షించారు. హేమ వర్ధిని రెడ్డి, గొంప నర్సింహ నాయుడు, నాగమణి, శివ, రమణమ్మ, చీపురుపల్లి దేముడు పాల్గొన్నారు.

కొప్పుగొండుపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష నేడు

రాంబిల్లి : మండలంలో బుధవారం కొప్పుగొండుపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు సందర్శిస్తారన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ కాకర దేవి

ఎస్.రాయవరం: గ్రామాల్లో సమస్యాత్మకంగా ఉన్న రోడ్డును పంచాయతీ నుంచి నిర్మాణం చేయడం అభినందనీయమని జెడ్పీటీసీ కాకర దేవి అన్నారు. చినగుమ్ములూరు గ్రామంలో 15 వ ఆర్థిక సంఘ నిధులురూ. 5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామ సమస్యలు పరిష్కారానికి సర్పంచ్‌లు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కోటవురట్ల: కె.వెంకటాపురంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పోషకాహారంతో కలిగే మేలును వివరించి తక్కువ ఖర్చుతో ఎలా సమకూర్చుకోవచ్చో అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు.

ఆరోగ్యాంధ్రప్రదేశే సీఎం లక్ష్యం

- ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరత లేదు
- ఎమ్మెల్యే రమణమూర్తిరాజు
- సోమలింగపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష

యలమంచిలి : ప్రజల వద్దకే వైద్య సేవలందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు అన్నారు. మంగళవారం ఆయన యలమంచిలి మున్సిపాలిటీ పరిధి సోమలింగపాలెం గ్రామం అర్బన్ క్లినిక్ సెంటర్ వద్ద జరుగుతున్న జగన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, పట్టణ సచివాలయ కన్వీనర్ కర్రి శివ, కౌన్సిలర్ లక్ష్మితో కలసి పరిశీలించారు. అర్బన్ క్లినిక్‌లో ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. పేద ప్రజలకు మరింత అతి చేరువగా ఒకే వేదికపై జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యసేవలందిస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరత తీవ్రంగా ఉండేదని, ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఆస్పత్రిలో వైద్యులు, మందుల కొరత లేకుండా సకాలంలో ప్రజలకు వైద్యం అందుతోందని అన్నారు. అంగన్‌వాడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆయన రుచి చూశారు. రోగులకు మందుల కిట్‌ను అందజేశారు. ఎంపీపీ గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు యర్రయ్యదొర, త్రినాథ్, కౌన్సిలర్‌లు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గోవింద్ అయ్యలు నాయుడు, గోపి, తహసీల్దారు రాణీ అమ్మాజీ పాల్గొన్నారు.



ఈసీజీ పరీక్ష తీరు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

ఆరోగ్య భరోసా ఇచ్చే నేత సీఎం జగన్ : ఎంపీ సత్యవతి

మునగపాక : ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని అనకాపల్లి ఎంపీ డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. అరబుపాలెం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు మాట్లాడుతూ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు సురక్ష కార్యక్రమం దోహదపడుతుందన్నారు. 105 రకాల మందులు అందుబాటులో ఉంచారన్నారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీ హైమావతి, పార్టీ సీనియర్ నేత తుట్టా వెంకటప్పారావు, సచివాలయాల మండల కన్వీనర్ గణేష్, ఎంపీడీవో మన్మథరావు, ఈవోఆర్డీ వెంకటలక్ష్మి, రీసర్వే డీటీ పడాల్, డాక్టర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు.



ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



అరబుపాలెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఎస్తేర్‌రాణి

రాంబిల్లి: కట్టుబోలులో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో పీహెచ్‌సీల్లో వైద్యులు, మందులు వుండేవి కావన్నారు. జగనన్న పాలనలో పీహెచ్‌సీల్లో ఇద్దరేసి వైద్యులను నియమించడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో వుంటున్నాయన్నారు. కార్యక్రమంలో సుకుమారవర్మ, జీవీవీ రమణమూర్తిరాజు(శ్రీనుబాబు), వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్, ఎంపీడీవో కొండలరావు, తహసీల్దార్ భాగ్యవతి పాల్గొన్నారు.



అరబుపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి



కట్టుబోలులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

ఉచితంగా ఆరోగ్య పరీక్షలు



ప్రస్తుతం ఎలాంటి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నా ఖర్చుతో కూడుకున్న పని. ప్రతి పేదవాడు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోడానికి వారికి మంచి మందులు ఉచితంగా అందజేయడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఖరీదైన వైద్యపరీక్షలు ఈ శిబిరాల ద్వారా పేదలు ఉచితంగా పొందుతున్నారు.

–కర్రి శివ, పట్టణ సచివాలయ కన్వీనర్,

కంటి పరీక్షలు చేయించుకోగలిగాను



ఎప్పటి నుంచో చూపు సరిగ్గా కనిపించకపోవడం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నాను. ఆస్పత్రులకు వెళ్లాలంటే డబ్బులు లేక వెళ్లలేకపోయాను. ఇప్పుడు గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు, కీళ్ల నొప్పుల పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సలహాతో ఉచితంగా మందులు తీసుకున్నాను.

– పి.చినతల్లి, సోమలింగపాలెం

సుగర్ పరీక్షలు చేయించుకున్నాను



కొంత కాలంగా షుగర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాను. గ్రామంలో జగనన్న ఆరోగ్య శిబిరం ద్వారా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ద్వారా షుగర్, రక్త పరీక్షలు చేయించుకోలిగాను. చాలా రోజుల నుంచి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాను. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు చక్కగా వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు.

– యల్లపు మల్లయ్యమ్మ, సోమలింగపాలెం

కాళ్ల నొప్పుల సమస్య తీరింది



కొన్ని రోజులుగా కాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్నాను. గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వల్ల ఈ సమస్య తీరింది. డాక్టర్లు పరీక్షలు చేసి మంచి మందులు ఇస్తున్నారు. షుగర్ రక్త పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. ప్రభుత్వం మాలాంటి పేదవారి కోసం ఈ మంచి కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉంది.

–షేక్ భూలోక, సోమలింగపాలెం

భక్త పరవశం.. జగన్మాత రూపం

- అన్నపూర్ణ అవతారంలో దుర్గమ్మ
- భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

యలమంచిలి(అనకాపల్లి రూరల్): యలమంచిలి పట్టణం, మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. మంగళవారం వివిధ ప్రాంతాల్లోని ఆలయాలు, మండపాల వద్ద అమ్మవారిని ప్రత్యేక రూపాల్లో సుందరంగా అలంకరించి కొలువుదీర్చారు. యలమంచిలి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మూడో రోజు అమ్మవారిని అన్నపూర్ణ అవతారంలో అలంకరించారు. ఆలయంలో అమ్మవారి మూల విరాట్‌తో పాటు ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించారు. ఇక్కడ మధ్యాహ్నం అన్నవితరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. కొత్త ఎర్రవరంలో సుమారు 100 మంది మహిళలు బోనాలు ఎత్తారు. గ్రామంలోని ఊరేగింపు చేపట్టారు. పలువురు భవానీ మాల దీక్ష చేపడుతున్న మహిళా భక్తులు పాల్గొన్నారు. గ్రామంలో మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. ప్రత్యేక మండపాల వద్ద భవానీ దీక్షాదారులు భజనలు, పారాయణలు, సంకీర్తనలు చేశారు.అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు.



అన్నపూర్ణ అవతారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

ఆధ్యాత్మిక గాయత్రీ జ్ఞానపీఠంలో..

గాంధీనగరం ఆధ్యాత్మిక గాయత్రీ జ్ఞానపీఠంలో శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వేద పండితుడు శిష్లా బ్రహ్మేశ్వర సుబ్రహ్మణ్య సత్యనారాయణ శర్మ(బుజ్జి) ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మూడోరోజు మంగళవారం అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకరణ చేశారు. అభిషేకాలు, కుంకుమపూజలు, వేద పారాయణం చేశారు. శరన్నవరాత్రి మహోత్సవ కమిటీ సభ్యులు బరోడా శ్రీనివాస్, మణి,ఎం.ఎస్.ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఇక్కడి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.



కొత్తఎర్రవరంలో బోనాల ఊరేగింపులో పాల్గొన్న మహిళ



అన్నపూర్ణాదేవి అలంకరణలో పూజలందుకుంటున్న జగన్మాత

450 మందికి వైద్య పరీక్షలు



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించిన నాయకులు

పాయకరావుపేట : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం 3 వ నంబర్ సచివాలయ పరిధిలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. 450 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు. పాయకరావుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి బి.విద్యాసాగర్, మంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి జి.స్వరాజ్యం సాధారణ పరీక్షలు నిర్వహించి, రోగులకు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ డి.కనకలక్ష్మి ఈఎన్‌టీ పరీక్షలు, డాక్టర్ ఇషాక్ మహమ్మద్, ఆర్థోపెటిక్ సేవలు అందించారు. శిబిరానికి హాజరైన రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి టైఫాయిడ్, మలేరియా పరీక్షలు చేశారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. గుండెకు సంబంధించిన సమస్యలు వున్న వారికి ఈసీజీ చేశారు. ఎంపీడీవో ఎ.సాంబశివరావు పర్యవేక్షణలో జరిగిన వైద్యశిబిరాన్ని ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు పరిశీలించారు. మత్స్యకార నాయకుడు మైలపల్లి అశోక్ చక్రవర్తి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రామకృష్ణ, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నక్కపల్లిలో 800 మందికి వైద్యపరీక్షలు

నక్కపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు వారి చెంతనే కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతోందని ఏపీఎఫ్‌యుఐడీసీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అన్నారు. మంగళవారం నక్కపల్లిలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి రోగులు, కీళ్ల నొప్పులతో బాధపడేవారు, కిడ్నీ, షుగర్, బీపీ రోగులు గుండెకు సంబంధించి సమస్యలు ఉన్నవారు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 800 మందికి పైగా రోగులు వచ్చి వైద్య సేవలు పొందారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి చేసిన పోషక పదార్థాలను ఇక్కడ ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నానాజీ, సర్పంచ్ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ అంబేడ్కర్, పరిపాలనాధికారి సీతారామరాజు, కార్యదర్శి రాజశేఖర్ సచివాలయ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

దార్లపూడిలో...

ఎస్.రాయవరం: ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం పరితపిస్తున్నారని ఎంపీపీ కోన లోవలక్ష్మి అన్నారు. దార్లపూడి సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పెనుగొల్లు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య నిపుణులు 361మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 48 మందిని పట్టణ ఆసుపత్రులకు ఆరోగ్య శ్రీ వైద్యం కోసం తరలించినట్టు చెప్పారు. కంటి రోగులను పరీక్షించి 87 మందికి కళ్ల అద్దాలు అందజేశారు. సర్పసద్ది, పెనుగొల్లు వైద్యాధికారులు శక్తిప్రియ, రాజేశ్వరి తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు,ఎంపీడీవో రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

అధికారుల తీరుపై మండల సమావేశంలో సభ్యుల ధ్వజం

కోటవురట్ల : ఉపాధి హామీ పథకంలో ఏయే పనులకు ఎన్నెన్ని నిధులు వెచ్చిస్తున్నారో ప్రజా ప్రతినిధులకు తెలియజేయాల్సిన బాధ్యత మీకు లేదా అంటూ జెడ్పీటీసీ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి ఏపీవో గంగునాయుడుపై మండిపడ్డారు. ఎంపీపీ శింగంపల్లి అప్పలనాయుడు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. తొలుత గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు వివరణ ఇచ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు మాట్లాడుతూ గ్రామ సభల్లో తీర్మానం చేసిన పనులను చేపట్టకుండా ప్రజా ప్రతినిధులకు చెప్పకుండా మీ ఇష్టానుసారం రద్దు చేసి మీకు నచ్చినట్టు చేస్తారా?అంటూ ఏపీవో గంగునాయుడును ప్రశ్నించారు. ఎన్నిసార్లు హెచ్చరించినా తీరు మారట్లేదని, దీనిపై ఎంపీడీవో చర్యలు తీసుకోవాలని కోరారు. అణుకు గిరిజన గ్రామానికి గ్రావెల్ రోడ్డుకు రూ.31 లక్షలు మంజూరయ్యాయని, మధ్యలో కొంత భాగం అటవీ భూమి ఉన్నందున రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు లేకుండా అధికారులు కృషి చేయాలని కోరారు. మినీగోకులం షెడ్ల నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా కొందరు అధికారులు స్వాహా చేయడంతో రైతులకు చేరలేదని, ఆ అంశంపై ప్రభుత్వంపై రైతులు అపోహపడుతున్నారని ఎంపీటీసీ పెట్ల రాంబాబు వివరణ ఇచ్చారు. చౌడువాడలో తాగునీరు వల్ల ఎక్కువ మంది కాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని, నీటిని పరీక్షించి తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గోపాలకృష్ణ కోరారు. నీలిగుంట ఎంపీపీ స్కూల్‌లో అదనపు గదుల సమస్యను పరిష్కరించాలని, అంగన్‌వాడీ కేంద్రం భవనం పూర్తిగా శిథిలం కావడంతో పెచ్చులూడిపడుతున్నాయని, కొత్త భవనం మంజూరు చేయాలని సర్పంచ్ వరహాలబాబు కోరారు. వెలుగులోని డ్వాక్రా సంఘాలకు ఇప్పటి వరకు వివిధ బ్యాంకుల నుంచి రూ.34 కోట్లు రుణాలు అందజేసినట్టు ఏపీఎం రమణకుమారి తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని వారిని ఆదుకునేందుకు కరువు మండలంగా ప్రకటించాలని ఎంపీటీసీ పుట్రేవు వెంకట సూర్యారావు ప్రతిపాదన చేయగా సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెట్టారు. ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, వైస్ ఎంపీపీ సీతారామరాజు పాల్గొన్నారు.



ఏపీవో గంగునాయుడును ప్రశ్నిస్తున్న జెడ్పీటీసీ ఉమాదేవి

ఎస్పీ ఆకస్మిక తనిఖీ

పాయకరావుపేట : జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పాయకరావుపేట పోలీసుస్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ శుభ్రతను పరిశీలించారు. మండలంలో గల ఆయా గ్రామాల్లో ఎటువంటి నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. ఆయన వెంట సిఐ పి.అప్పలరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలి

మునగపాక: విద్యార్థులు దసరా శెలవుల్లో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గణపర్తి శాఖా గ్రంథాలయాధికారి అప్పలనరసమ్మ కోరారు. మండలంలోని గణపర్తి శాఖా గ్రంథాలయంలో మంగళవారం దసరా సెలవుల్లో భాగంగా విద్యార్థులతో పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు.

ఇరువాడలో జగనన్న ఆరోగ్య సురక్ష

అచ్యుతాపురం (అనకాపల్లి) మండలంలోని ఇరువాడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే కన్నబాబురాజు లాంఛనంగా ప్రారంభించారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుకుమారవర్మ, జడ్పీటీసీ రాంబాబు, కో ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్,వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి వాసు, సర్పంచ్ సతీశ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు చిన్నారావు, దుప్పుతూరు సర్పంచ్ శంకరరావు, శనివాడ జువ్వాలనాయుడు, నూకరాజు, సంజీవి పాల్గొన్నారు.

వేడుకగా ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలు



అరబుపాలెంలో ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న ఎంపీ డాక్టర్ సత్యవతి, ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



అరబుపాలెంలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మునగపాక: అరబుపాలెం గ్రామంలో పలు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలు ఘనంగా జరిగాయి. రూ.48లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.22లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే కార్యాలయ ప్రారంభోత్సవాలను పార్టీ శ్రేణులు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలను అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకటసత్యవతి, ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తదితరులు ప్రారంభించారు. సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ హైమావతి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, డాక్టర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ఎస్.రాయవరం : కొరుప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల పనుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అనకాపల్లి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాజశేఖర్ తెలిపారు. ఈ సమయంలో గుడివాడ, లింగరాజుపాలెం, బంగారమ్మపాలెం, పెదఉప్పలం, చినఉప్పలం, ఆర్.పోలవరం, కె.పోలవరం, తిమ్మాపురం, కోనవానిపాలెం, కొరుప్రోలు తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలన్నారు.

సత్యదేవ్ ఆస్పత్రిలో క్యాన్సర్ విభాగం

అనకాపల్లి టౌన్: స్థానిక సత్యదేవ్ ఆస్పత్రిలో క్యాన్సర్ వైద్య విభాగాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆస్పత్రి అధినేత, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనరసింహారావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రి(ముంబై)లో రిజిస్ట్రార్‌గా పనిచేసిన డీఎన్‌బీ క్లినికల్, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ వంగ వంశీ మోహన్ ఇక్కడి రోగులకు వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు.

శ్రీకృష్ణదేవరాయలకు ఘన నివాళి



కృష్ణదేవరాయలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న స్థానికులు

కశింకోట: మండలంలోని బయ్యవరంలో శ్రీ కృష్ణదేవరాయల వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉగ్గిన గంగునాయుడు సేవా సంఘం అధ్యక్షుడు ఉగ్గిన రమణమూర్తి, పాల సంఘం కార్యదర్శి జెర్రిపోతుల నూకినాయుడు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు



అరబుపాలెంలో దుర్గాదేవిని దర్శించుకుంటున్న బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ

మునగపాక: శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం మునగపాకలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. అరబుపాలెంలోని ఒంపోలుపేటలో దుర్గాదేవి అమ్మవారిని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, సర్పంచ్ శ్రీను, ఎంపీటీసీ బుజ్జి దర్శించుకున్నారు.